రాగం: ఆనందభైరవి

తాళం: తిశ్ర ఆది

ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని
బట్టితెచ్చి పొట్టనిండ బాలు పోయరే

1. గామిడై పారిదెంచి కాగేటి వెన్నలలోన
చేమపూవు కడియాల చేయిపెట్టి
చీమ గుట్టెనని తనచెక్కిట గన్నీరు జార
వేమరు వాపోయే వాని వెడ్డుపెట్టరే

2. ముచ్చువలె వచ్చి తన ముంగమురువుల చేయి
తచ్చెడి పెరుగులోన దగబెట్టి
నొచ్చెనని చేయిదీసి నోరసెల్ల జొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే

3. ఎప్పుడు వచ్చెనో మాయిల్లు చొచ్చి పెట్టెలోన
చెప్పరాని ఉంగరాల చేయిపెట్టీ
అప్పుడైన వేంకటేశు డాసపాలకుడు గాన
తప్పకుండ పెట్టె వాని తలకెత్తరే